# ఈ పిలుపు నీకోసమే

## గంటి వెంకటరమణ

తలెత్తి కిటికీలోంచి చూసింది తార. ఆకాశంలో మబ్బులు చెదురుమదురుగా వున్నాయి. అంతలోనే రంగురంగుల కలంకారీ అద్దకంలా స్పష్టంగా కన్పిస్తోంది. మబ్బుల్ని అప్పటికప్పుడు గాలి తరిమేసింది.

తారకి పదహారేళ్ళు. ఈ మధ్యే స్కూల్ ఫైనల్ పరీక్ష రాసి తెరిపిన పడింది. రెండు రోజుల్లో వచ్చే పండగకోసం వంటింట్లో తల్లీ వదినా పిండివంటలు చేస్తున్నారు. ఆ వాసన ఘుప్పుఘుప్పుమంటూ ముక్కుపుటాల్ని అదరగొడుతున్నది.

మినప సున్ని అన్నా, పెసర జంతికలు కొబ్బరినూనెతో చేసినవి అన్నా కృపాకరానికి చాలా ఇష్టం. ఇప్పటికే నాలుగుసార్లు వెళ్ళి తెచ్చుకుంది. తింటున్నట్లు నటించి పెట్టె క్రింద డబ్బాలో దాచేసింది తార.

ఇప్పట్లో ఇటువైపు ఎవరూ రారు. అందుకే కిటికీలో కూర్చుని కృపాకరం రాసిన వుత్తరాలన్నీ మళ్ళీ మళ్ళీ చదువుకుంది.

మరో అరగంట గడిచింది. చీకట్లు పరుచుకుంటున్నాయి. అక్కడినుండి నెమ్మదిగా లేచి బయలుపడింది.

'ఎక్కడికి?' అన్న కేక వినిపించలేదు. రోజూ అయితే గడప దాటడం గగనం అయిపోయేది. ఇప్పుడిక్కడ వదినా అమ్మా ఎవరూ లేరు.

మెట్లు దిగి ఇవతలికి వచ్చేసరికి పక్కింటి మావయ్యగారు మడతమంచంమీద అటూ ఇటూ కదులుతున్నారు. పగలూ రాత్రి తేడాలేదు. ఆయన ఎదురు పడ్డాడంటే 'వురి' గుర్తొస్తుంది. చిన్న అలికిడి అయితే చాలు 'ఎవరూ', అని అడుగుతాడు.

ఒళ్ళు మండిపోతుంది తారకి. అడుగులో అడుగు వేసుకుంటూ నెమ్మదిగా జారుకుంది. గండం గడిచినట్లయింది. ఓ పక్క డబ్బాలో జంతికలు ఘల్లుమనకుండా చూసుకోవడం కూడా ప్రాణాంతకం అవుతోంది.

మూడో నెంబరు ఇంట్లో ముందుగదిలో హరికేన్ లాంతరు వెలుగులో కృపాకరం చదువుకుంటున్నాడు. ద్వారం దగ్గర శబ్దం విని తలెత్తాడు. తార నవ్వుతూ డబ్బా ముందుకు చాపింది.

అతను లేచివచ్చి ఆ డబ్బా అందుకున్నాడు.

**మధ్యాహ్నం వరకూ ఎటూ నిర్ణయించుకోలేకపోయాడు. తార కొంగు పరచుకుని పిల్లల మధ్య పడుకుంది. అమాయకంగా వుండే తార మొహంలో రిలీఫ్ కనిపిస్తోంది. సూర్యప్రకాశం వుత్తరం తీసి చదవడం ప్రారంభించాడు.**

టేబిల్ మీద కూర్చుని మొత్తం తినేశాడు. తార కళ్ళు ఇంతింత చేసుకుని అతనివైపే చూస్తోంది.

'మంచినీళ్ళు' అన్నాడు.

వంటింట్లోంచి తీసుకువచ్చి అతనికి ఇచ్చి 'పిన్నీవాళ్ళు ఏరీ?' అంది.

'సినిమాకి వెళ్ళారు' అతను చెప్పాడు.

అతనికి కొద్దిదూరంలో కుర్చీలో కూర్చుంది. లాంతరు వెలుగులో తార మొహం ఎర్రగా మారిపోయింది. పది నిమిషాల తరువాత అడిగింది. 'నువ్వు పైచదువులకి ఎక్కడికో వెళ్ళిపోతున్నావుట నిజమా?'

'అవును. ఏం' అని అడిగాడు కృపాకరం.

'ఈ వూళ్ళో నీకు చదివేందుకు కాలేజీలే లేవా కృపా'

'అదేమో నాకేం తెలుసు? నాన్నగారికి ఎలా తోస్తే అలా జరుగుతుంది!'

'మమ్మల్నందర్నీ విడిచి వెళ్ళిపోయేందుకు నీకు బాధగా లేదూ?'

'బాధా!' గట్టిగా శబ్దం చేస్తూ నవ్వాడు కృపాకరం.

'మనం అంతా ఈ వూరి వాళ్ళం. పైగా ఈ లోగిట్లో ఎన్నో ఏళ్ళనుండీ వుంటున్నాం. అఫ్‌కోర్స్ ఒకే కుటుంబంలో మనుషుల్లా వరుసలు పెట్టుకుని పిలుచుకుంటున్నాం. ఎక్కడికి వెళ్ళినా గుర్తుండకపోరుకదా. మీరంతా మావాళ్ళే అనేభావం ఎంత దూరం వెళ్ళినా బాధని కలగనీయదు తారా!'

తార దీర్ఘంగా నిట్టూర్చింది.

'నువ్వు కాలేజీలో చేరడంలేదూ'

తార చిన్నగా నవ్వింది! 'నువ్వు పరిహాసానికి అడుగుతున్నావో నిజంగానే అడుగుతున్నావో తెలియదు కానీ మా పరిస్థితులు నీకు తెలియనివా?' కాలేజ్‌లకి పంపి మమ్మల్ని చదివించే స్తోమత మావాళ్ళకి లేదు కృపా.'

కృపాకరం కళ్ళు చికిలించి చిలిపిగా నవ్వాడు.

'అయితే నేను పియుసి పరీక్షలు రాసి ఇంటికి వచ్చేసరికి నువ్వు అత్తారింట్లో వుంటావా ఏం?'

తార దిగ్గున లేచింది.

'ఏదేం. కోపం వచ్చిందా. మీ ఆడపిల్లలకి అత్తారిల్లు అనగానే సిగ్గూ, కోపం ఎందుకు వస్తాయో అర్థం కాదు' అన్నాడు.

తార చేంతాడులా చెప్పేదేమయుందా చూస్తోంది అతనివైపు. తనకంటే మూడో అయితే ఐదారు నెలలు పెద్దవాడై వుంటాడు. ఏమ్మా తెచ్చిన గర్వం కాలిగోరు దగ్గరనుండి నెత్తిమీద వెంట్రుక చివరివరకూ వుంది.

అతను నవ్వినా, మాట్లాడినా వ్యంగ్యం, నిర్లక్ష్యం, అహం స్పష్టంగా కన్పిస్తాయి. అయినా తనెందుకిలా కృపాకరం కోసం తహతహలాడుతుంది?

నాలుగేళ్ళ వయసులో ఇద్దరూ ప్రైవేటు మాస్టారింట్లో పలకమీద బలపంతో ఒకేసారి అక్షరాలు దిద్దారు. ఒకేసారి ఒంతులు స్కూల్లో చేరారు. కొన్నేళ్ళు దాటాక పక్కపక్కనే వున్న మగపిల్లల స్కూల్లో అతనూ, ఆడపిల్లల స్కూల్లో తనూ చేరారు. కలిసి వెళ్ళి కలిసి వచ్చేవారు.

తార రెప్పమాటున దాగిన కన్నీటి బొట్టు ఈ అలక్ష్యం భరించలేక చప్పున జారి బుగ్గమీద పడింది.

'నేనేమన్నానమ్మా. అంత బాధపడిపోతున్నావు?'

తార తలదించుకుంది. అతను కదిలి అడుగు ముందుకు వేయలేదు. చిన్నప్పటినుండీ వేయి వేయి కలుపుకుని నడిచినప్పుడు లేని సందేహం ఇప్పుడెందుకు వచ్చిందో?'

'పొద్దుపోతోంది. నల్లా నీళ్ళకి ఎవరైనా వస్తే బాగుండదు. వెళ్ళిపో తారా! అమ్మావాళ్ళు వచ్చినా ఏమైనా అనుకుంటారు'

లాగి చెంపమీద కొట్టినట్లయింది తారకి.

'కృపా!' నెమ్మదిగా పిలిచింది అతన్ని.

'చెప్పు' అతను చిరాగ్గా అడిగాడు. నాకు నువ్వు రాసిన వుత్తరాలకి అర్థమే లేదా? ఎన్నెన్ని ఉత్తరాలు రాశావు? కాలక్షేపానికేనా? మరి ... మరి నన్నేం చేయమంటావు?' తార అడిగింది.

కృపాకరం తేలికగా నవ్వేశాడు. 'తారా ఇటువంటి చిన్న చిన్న విషయాలకి ఇంపార్టెన్స్ ఇస్తే ఇక మనం ముందుకు వెళ్ళలేం. నేను రాసిన వుత్తరాలకి అర్థం నాకు తెలుసు.


'నువ్వు చెప్పినట్లు కేవలం కాలక్షేపానికే రాశాను. స్నేహంగా పెరిగి పెద్దవాళ్ళం అయ్యాం. ఇప్పుడింక తార్కికంగా ఆలోచిస్తే ఎవరిభవిష్యత్ వాళ్ళు చూసుకోవాలి.'

తార తెల్లబోయింది.

'నీ అభిమానం నాకు తెలుసు తారా! నాకోసం ప్రాణం పెడతావు నువ్వు. ప్రతి పక్కింటి అబ్బాయి కథా దేవదాసు అయిపోదు. నాకింకా మీసం రాలేదు మా వాళ్ళ దృష్టిలో. ఇప్పుడు నేను ప్రేమా, గీమా అంటే తన్ని తగలేస్తారు నన్ను. బుద్ధిగా చదువుకుని బోలెడు సంపాదించాలని మా నాన్నగారి ఆశయం!

తార చప్పున కుర్చీలో కూర్చుండిపోయింది. మొహం మీద కొంగు అడ్డువేసుకుని వెక్కివెక్కి ఏడుస్తుంటే కృపాకరం జాలిగా అన్నాడు: 'ఏడవకు తారా! నిన్ను ఏడిపించడం నా ఉద్దేశ్యంకాదు. పంచప్రాణాలూ నీమీదే పెట్టుకుని బ్రతుకుతున్నాను అని అబద్ధం చెప్పమంటావా చెప్పు? అదీ నీ తృప్తికోసం.

తారకి ఏడుపునే అదుపులో పెట్టుకోవడం చేతకావ



దంలేదు. కృపాకరం లేనిదే తను బ్రతకగలదా! అసలు రేపు అతనీ వూరు పొలిమేరలు దాటగానే తన ఊపిరి ఆగిపోదూ. ఆ లోగిలిలో వున్న చాలా మందికి తమ స్నేహం గురించి తెలుసు. అందరూ ఏమంటారు? అదృష్టం బాగుండి ఏ ఒక్కరూ అపహాస్యం చేయరు. కానీ... కానీ వీళ్ళందరికోసం కాదే తను ప్రాణం పెట్టింది.

ప్రాణం పెట్టడం అంటే?

ప్రేమ అంటారా దాన్ని.

తనకోసం ఏది తీసుకువచ్చినా అందులో వాటుగా కృపాకరానికి వాటా ఇచ్చేది. ప్రాణం ఇవ్వమన్నా ఇచ్చేందుకు సిద్ధంగా వుంది. అయినా తనూ, తన ప్రాణం వీటితో కృపాకరానికేం పని?

'తారా? అమ్మా నాన్నా వచ్చేస్తారేమో?' ఆదుర్దాగా అన్నాడు అతను.

తార లేచి నిలుచుంది. వెళ్ళేందుకు సిద్ధం అవుతూ ఆఖరి సారిగా అన్నట్లు అతని వైపు చూసింది. 'ఇంక ఎప్పటికీ వుత్తరమే రాయవా నాకు?'

కృపాకరం లాంతరు వొత్తి పెద్దదీ, చిన్నదీ చేస్తూ సాలోచనగా అన్నాడు: 'ఇప్పుడేమీ చెప్పలేను. ఎప్పుడైనా బుద్ధిపుడితే రాస్తానేమో... నువ్వు మరీ ఆశపెట్టుకోకు తారా! నాన్నగారికి 'స్టేటస్' మెయిన్‌టెయిన్ చేయడం ముఖ్యం!' తార కళ్ళు నిప్పులు కక్కుతున్నట్లు మారిపోయాయి. 'కృపా ఇది శాపం అనుకోకు. కానీ భగ్గున మండిన ఆడదాని మనసు వెంటాడే నీడలా వుంటుంది. పాపాన్ని మింగే బ్రహ్మరాక్షసిలా భయపెడుతుంది'

'నువ్వు చెప్పిన స్టేటస్ సింబల్ నాకు తెలీదు. నీకోసం పుట్టాననీ, నీకోసమే బ్రతుకుతున్నాననీ అనుకునేట్లు ప్రవర్తించి ఇప్పుడు గొప్ప గొప్ప మాటలు చెబుతున్నావు. నువ్వులేని నేను లేను.

'నీ ప్రేమలో పడి అదే ఊపిరిగా బ్రతుకుతున్నాను. నా కన్నీటి బొట్టు నిన్ను క్షణక్షణం చిత్రహింస చేయాలి. అప్పుడుకానీ నా పగ చల్లారదు' అనేసి గుమ్మం దిగింది.

దూరంగా జీప్ హెడ్‌లైట్లు వెలిగాయి. అందులోంచి హంసనడకలా వొయ్యారంగా నడుస్తూ కదిలివస్తోంది

కృపాకరం తల్లి. ఆవిడ అడుగులో, చూపులో, మాటలో నిలుచున్న తీరులో ప్రతీ కదలికలో అష్టైశ్వర్యాలూ తులతూగుతూంటాయి. అందానికి రతీదేవిలా వుండే ఆవిడ మెట్లుదిగుతున్న తారని చూసి 'అప్పుడే వెళ్ళిపోతున్నావేం' అని అడిగింది.

కృపాకరం తండ్రి ఠీవిగా తారముందునుంచే వెళ్ళిపోయాడు. తార జవాబు చెప్పలేదు.

ఆ వేసవిలో తార పెళ్ళి అయింది. పీటలమీద పెళ్ళికొడుకుని చూసింది. అతను అతనిలా లేడు. అచ్చు కృపాకరంలా వున్నాడు.

తలంబ్రాలు దోసిళ్ళలో పట్టుకున్నప్పుడు చూసింది. ఆ చేతులు అతనివిలా లేవు. అవి కృపాకరం దోసిళ్ళలా వున్నాయి.

అతను పందిరి మంచంమీద చెవిలో గుసగుసలాడుతుంటే ఆ గుసగుసలు కృపాకరం చెబుతున్నట్టే ఉన్నాయి.

తార అత్తవారింటికి వెళ్ళింది.

అక్కడ అత్తమామలుగానీ, ఆడపడుచులుగానీ ఎవరూ లేరు. దూరపు బంధువుల ఇంట్లో పెరిగాడు సూర్యప్రకాశం. అతనికి ఆస్తిపాస్తులేమీ లేవు. గవర్నమెంటు ఉద్యోగం చేస్తున్నాడనీ, బుద్ధిమంతుడనీ విని సంబంధం కుదిర్చారు మధ్యవర్తులు.

రోజులు గడిచిపోతున్నాయి. తార వీపుని ఆనుకుని మెడచుట్టూ చేతులు వేసేసి దోబూచులాడే పిల్లాడు కృష్ణ, ఒడినిండిన పాపాయి ప్రీతీ వెరసి నలుగురయ్యారు ఆ కుటుంబంలో.

సూర్యప్రకాశానికి భార్య అంటే మహా ప్రేమ. అతను ఆమె గురించి ఎక్కువగా తెలుసుకోడు. ఎక్కడో విహరిస్తున్నట్లున్న ఆ కళ్ళలో ఏముందో అర్థం చేసుకుందుకు ప్రయత్నం చేయడు.

అతనికి కావలసిందల్లా నవ్వుతూ తిరిగే తార. అంతే.

ఆరోజు పొద్దున్నే ఆఫీసుకు వెళ్ళి వెంటనే తిరిగి వచ్చేశాడు. తార అతన్ని చూస్తూ ఖంగారుపడింది. 'ఒంట్లో బాగులేదా!' అంది అతని వొంటిమీద చెయ్యివేసి చూస్తూ.

సూర్యప్రకాశం మంచినీళ్ళు తెచ్చుకుని తాగి కుర్చీలో కూర్చున్నాడు. అతని మనసు పరిపరివిధాల పోతోంది. ఈ విషయం తారకి చెప్పాలో చెప్పకూడదో తెలియడంలేదు. ఎంత దూరంనుంచో ఎన్నో అడ్రసులు మారుతూ వచ్చింది. బహుశా రెండు మూడు అడ్రసులైనా అయి వుంటాయి.

'ఎందుకలా వున్నారు? ఆఫీసులో ఎవరితో అయినా పేచీ పెట్టుకున్నారా? తప్పుచేశారా?' తార అతనివైపు జాలిగా చూసింది.

మధ్యాహ్నం వరకూ ఎటూ నిర్ణయించుకోలేకపోయాడు. తార కొంగు పరచుకుని పిల్లల మధ్య పడుకుంది. అమాయకంగా వుండే తార మొహంలో ప్రశాంతతవల్ల ఏర్పడిన రిలీఫ్ కనిపిస్తోంది. సూర్యప్రకాశం వుత్తరం తీసి చదవడం ప్రారంభించాడు.

మైడియర్ తారా!

నా ఆశీస్సులు నీకు. ఈ విధంగా వుత్తరం రాయడం భావ్యం కాదు. అయినా రాస్తున్నాను. అంటే నాలో వున్న సిగ్గు, బిడియాలు కూడా వచ్చిపోయాయనే అర్థం.

తారా! నువ్వు చెప్పినట్లు నీ కన్నీటి చుక్కకి ఇంత శక్తి వుంటుందని ఇప్పుడుగానీ తెలిసిరాలేదు.

నేను చేసిన పాపం, బ్రహ్మరాక్షసిలా, నీడలా... నిజం నన్ను వెంటాడుతోంది.

తారా! నేను చదివి ఏదో సాధించాలనుకున్నాను. చూడు. అందులో ఆవగింజంతైనా చేయలేకపోయాను. నాన్నగారు లక్షలకు లక్షలు మింగేసినందుకు ఆయన్ని డిస్మిస్ చేశారు. ఇన్‌కంటాక్స్‌లో వున్నదిపోగా మిగిలింది అప్పులవాళ్ళు జప్తు చేసుకున్నారు.

'స్టేటస్'... ఆత్మీయతకీ, అంతరాత్మకీ మధ్య వున్న సంబంధాన్ని మించింది ఏ స్టేటస్‌ముందూ పనికిరాదు.

చావుతప్పి బయటపడినట్లు అయింది నా పరిస్థితి. విపరీతంగా త్రాగి కారు డ్రైవ్‌చేస్తూ ఏ చెట్టుకో గుద్దేశాను. అందుకు ఫలితంగా లేవలేని స్థితిలో మంచానికి అతుక్కుపోయి వున్నాను.

నేనింక లేవలేను తారా లేవలేను. తోడుగా నువ్వుంటానని చెప్పినప్పుడు ఎంత అహంకారంతో సమాధానం చెప్పానో తలుచుకుంటే ఇప్పుడు నేను అనుభవిస్తున్న ఈ శిక్ష మరీ స్వల్పంగా అన్పిస్తోంది.

నాకీ శాస్తి జరగాల్సిందే. నన్ను క్షమించమని అడిగే



## బిల్

''ఎవరింటికీ వెళ్లి కబుర్లు చెప్పకు అని మావిడ్తో చెప్పి మునిగిపోయాన్రా''

''అదేం అలా?''

''మా టెలిఫోన్ బిల్ రెట్టింపయ్యింది'' అంటూ మొత్తుకున్నాడు.

—పి. వెంకట సుబ్బారాయుడు
(సికిందరాబాద్)

ధైర్యం నాకు లేదు. ఏ మొహం పెట్టుకుని అడగను?

'నేనింకా పెళ్ళిచేసుకోకపోవడానికి కారణం తెలుసా తారా!'

ఈ మాత్రం రాసి ఆపేస్తే పిచ్చి తారవి నీమీద ప్రేమే అని పొంగిపోతావు. కానీ నిజం అదికాదు. చదువంతా పూర్తి అయి అమెరికా వెళ్ళి బాగా సంపాదించి తిరిగి వచ్చాక నాతో సమానంగా చదువున్న అందాల బొమ్మని చేసుకోవాలన్న దురాశతో చేసుకోలేదు.

మరి ఇప్పుడు ఎందుకీ ఉత్తరం రాస్తున్నావు అని అడుగుతావేమో?

కన్న తల్లికూడా నా పిలుపుకి విసుక్కుంటోంది తారా! నేను వాళ్ళందరిచేతా చాకిరీ చేయించుకుంటున్నానట. తల్లి... పేగు తెంచుకుని కన్నబిడ్డకోసం తన్ను తాను త్యాగం చేసుకునే తల్లికి చులకనైపోయాను నేను. ప్రేమవిలువ ఇప్పుడు తెలిసింది. ప్రేమించీ తృణీకరించబడడం ఎంత శాపమో అర్థం అయింది. ప్రేమకోసం అలమటించి పోవడానికి భాష్యం తెలిసేందుకే ఇలా జరిగిందేమో...

నిన్ను చూడాలని వుంది. రెండు చేతులూ జోడించలేను. ఓ చేయి భుజంవరకూ తీసేశారు కనుక. రెండు కళ్ళలో చూడలేను. ఓ కన్ను పూర్తిగా చితికిపోయింది కనుక.

నీ పిలుపుకోసం చివరి శ్వాసవరకూ ఎదురు చూస్తాను. ఓ సారి రా తారా! నన్ను కరుణించి నా




## పేరులో...

ప్రముఖ తమిళ రచయిత, నటుడు, దర్శకుడు అయిన విసు చిత్రాలలోని హీరోయిన్ పేరు 'ఉమ' అనే ఉంటూ ఉంటుంది. ఆ పేరంటే ఆయనకు ఇష్టమో లేదా ఆ పేరువలన చిత్రానికి మేలు జరుగుతుందనే భావమో తెలీదు గానీ ఎక్కువ ఆ పేరే ఉంటూంటుంది.

అలాగే మరో ప్రముఖ దర్శకుడు ఎస్.ఎ.చంద్రశేఖర్ చిత్రాల్లోని హీరోలకు 'విజయ్' అనే పేరే ఎక్కువగా వినిపిస్తుంటుంది.

ఈ సందర్భంగా ఓ విశేషం ఏమిటంటే 'ఎస్.ఎ.చంద్రశేఖర్ అబ్బాయి పేరు 'విజయ్' కావడం.

పసుపులేటి శ్రీనివాసులు
(అనంతపురం)





మాట

ఆదిలక్ష్మి పిల్లల్తో చెప్పింది పూరిస్తూ...

"ఎవరు నామాట వింటే వాళ్లకి బోల్డ్ బహుమతిలిస్తా"

"ఇది చాలా అన్యాయం మమ్మీ"

"ఏం?"

"ఆ గిఫ్ట్ అన్నీ డాడీయే కొట్టేస్తాడు—" అసలు విషయం చెప్పింది.

—ఎస్.ఎస్.ఆర్ (పొన్నూరు)

పిలుపు అందుకుని రావా నువ్వు. ప్లీజ్ రా తారా!

ఇట్లు
కృపాకరం

పి.ఎస్.సూర్యప్రకాశ్ గారూ! నన్ను మన్నించండి. తారా నేనూ స్నేహితులం. విధి వక్రించి బుద్ధిపూర్వకంగానే తారని నేను పోగొట్టుకున్నాను. జీవితపు చరమాంకంలో వున్న నా ఈ వుత్తరాన్ని మీరు చదవాలనే మీకు కేరాఫ్ చేసాను.

నా తారని నాకు ఒక్కసారి చూపించండి సర్.

కృతజ్ఞతలతో కృపాకరం.

సూర్యప్రకాశం హడావిడిగా లేచాడు. తారచేత ప్రయాణం కట్టించాడు. తార ఎక్కడికీ అని అడగలేదు. అతనే చెప్పాడు. పిల్లలిద్దర్నీ తన పక్కనే కూర్చోబెట్టుకున్నాడు.

తారకి అతను చెప్పేదేమిటో అర్థం కావడంలేదు. 'కృపాకరం'.. అయితే తను ఇన్నేళ్ళూ కాపురం చేసింది అతనితో కాదూ. ఇతనెవరూ? ఏమో?

తార పరధ్యానంగా ఆలోచిస్తోంది. ఆరోజు ఆ మెట్లు దిగినప్పుడు పడ్డ తెర తిరిగి తొలగిపోలేదు. ఆ మూసిన తలుపులు మళ్ళీ తెరుచుకోలేదు. భౌతికంగా కృపాకరం ఆనాడే చచ్చిపోయాడు.

ఇప్పుడు మిగిలిందేమిటో తనకి అనవసరం. తన బిడ్డలకి తండ్రి. తన ఆశల పల్లకి. తన జీవితానికి కంచుకాగడాలు చూపిస్తూ అనురాగ బంధంతో దారి చూపిస్తున్న ఈ కృపాకరమే మనసా, వాచా, కర్మణా తన భర్త. పేరులో ఏముంది? స్వరూపంలో ఏముంది?

తను నిత్యమూ ఆరాధించే దేవుడితడు. తనకి వేరే మరో కృపాకరం ఎవరో తెలియదు. తనకి తెలిసింది ఇతను మాత్రమే.

'టాక్సీ వెనక్కి పోనీయండి. మనం ఇంటికి వెళ్ళిపోదాం' అంది తార.

ఆమె మొహంలోకి చూస్తూ 'బాగా ఆలోచించు తారా! అతను చావుబతుకుల్లో వున్నాడు' అన్నాడు.

తార కంట్లో కన్నీరు వొలికింది, సూర్యప్రకాశంలో వెలిగిపోతున్న దైవత్వాన్ని చూసి. *

# ఆంధ్రభూమి

సచిత్రవారపత్రిక

## ప్రేమే నేరమా?

## కామెంట్ ప్లీజ్...

- తరతరాలుగా 'ప్రేమే నేరమా' అని అడుగుతుంటే జవాబు దొరకడంలేదు.

- ఫాస్ట్‌ఫార్వర్డ్ రచయిత్రి యద్దనపూడి ఉషారాణి ఎ డిఫరెంట్ లవ్‌స్టోరీ సీరియల్‌ని పురస్కరించుకుని ఇప్పుడు పాఠకుల్ని అడుగుతున్నాం. 'ప్రేమే నేరమా?' అని. ట్వంటీఫస్ట్ సెంచరీలో కూడా ప్రేమే నేరమైతే అంతకంటే ఘోరం మరొకటి వుండదు!

- అందుకే కార్డుమీద ఒక్క ముక్కలో మీ కామెంట్ చెప్పండి 'ప్రేమే నేరమా?'

- మీ పూర్తి అడ్రసుతో కార్డులు

- 'ప్రేమే నేరమా?' ఎడిటర్, ఆంధ్రభూమి సచిత్రవారపత్రిక, 36, సరోజినీదేవిరోడ్, సికిందరాబాద్—3కి రాయండి. పబ్లిష్ అయిన కామెంట్స్‌కి గిఫ్ట్‌గా మీకు ఫాస్ట్‌ఫార్వర్డ్ రచయిత్రి ఆటోగ్రాఫ్ లభిస్తుంది.

—ఎడిటర్